# వారఫలాలు

మేషం: దృష్టి చర్మ సంబంధిత విషయములలో జాగ్రత్తను వహించండి. ప్రధానముగా ప్రజల సంబంధ బాంధవ్యములతోనే ముడిపడి ఉన్న వృత్తి ఉద్యోగముల వారికి ఆర్థిక అనుకూలత గలదు. ప్రఖ్యాతి సాధారణముగా ఉంటుంది. పుణ్య క్షేత్రముల సందర్శన, ఆధ్యాత్మిక కార్యక్రమముల నిర్వహణ ఇవి మనసు ప్రశాంతముగా ఉండుటకు కారణాము అవుతుంది. పొలముల మీద వచ్చే ఆదాయమునకు ఆటంకము కలుగుతుంది,

వృషభం: దూరముగా ఉన్న ఆత్మీయులు" అపార్థము చేసుకున్నాము. అని దరికి చేరే రోజు వస్తుంది. పదజాలము సక్రమముగా ఉండాలి, మాటల వరకే మీ కోపమును పరిమితము చేయండి. అందువలన మీకు మేలు జరుగుతుంది. అసలు సమస్యలు ప్రస్తావనకు రాకుండా వేరు సమస్యలను గూర్చి మాటలాడుట జరిగిపోయిన వాటిని గురించి తిరిగి చెప్పుట వంటి సంఘటనలు అరికాలిమంటను నెత్తి కెక్కించుకున్న విధముగా ఉంటుంది. దేవాలయ దర్శనముల వలన మనశ్శాంతి చేకూరును. అక్కడ కూడా ప్రశాంత వాతావరణము లేకుండా చేసే వారిని దూరముగా ఉంచండి. s

మిథునం: ఆర్థిక వ్యవహారములు సాధారణాము! వాహన, ప్రయాణ విషయములలో, గృహములోని స్త్రీల ఆరోగ్య విషయములలో జాగ్రత్తను వహించండి. పన్నులను చెల్లించే విషయములలో జాగ్రత్తలు అవసరము! రుజువులను, సాక్ష్యములను దగ్గరనే ఉంచుకోండి. చెల్లిమ్చిన బిల్స్‌నే తిరిగి చెల్లించుట, వాటి కొరకు అప్పీల్స్ వంటివి చేయవలసి రావుట. మీ స్వంత మనుషుల అజాగ్రత్తయే! స్థాయికి తగని మాటలను వినవలసి వస్తుంది. "నడమంత్రపు వైభోగములో తులతూగు వారు అంతకుమించి మాటలాడారు" అని గ్రహించి, మనసులోనే సరిపెట్టుకోండి.

కర్కాటకం: న్యాయముగా మీకు రావలసిన పేరు ప్రఖ్యాతలకు, ధనమునకు కొన్ని ఆటంకములను గలిగించుటకై కొంత మంది మోకాళ్ళను అడ్డు పెట్టుట వంటి సంఘటనలు జరుగవచ్చును. ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రము ముప్పులేదు. మీరు ప్రేక్షక పాత్రను వహించుట, మీ నుండి ప్రతిస్పందన లేక పోవుట, మీరు రెచ్చిపోయి ప్రవర్తించక పోవుట వంటి వాటి వలన ప్రత్యర్థి వర్గము నీరసించి పోయే అవకాశము ఉన్నది.

సింహం: దైవ సంబంధిత విషయములు సంతృప్తి కరముగా ఆచరిస్తారు. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట చాలా మంచిది. సరస్వతీ తిలక ధారణముతో శుభములకు ఆశ్రయమును కల్పించండి. మీరు వేస్తున్న ప్రణాళిక అనుకూల దిశగా పయనిస్తూ ఉంటుంది.

కన్య: కొంగ్రొత్త వ్యాపార, వ్యవహారములకు, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ కార్యక్రమములను ప్రారంభించుటకు అనుకూల సమయము. ప్రచురణాలకు, ఉద్యోగ దరఖాస్తులను చేయుటకు, ఇంటర్వ్యూలకు సంబంధించిన అభ్యర్థనలను సమర్పించుటకు అనుకూలమైన కాలము. క్రయ, విక్రయముల యందు జాగ్రత్తలను వహించాలి. గ్రహణ జాగ్రత్తలను పాటించండి. నాగ సింధూరమును ధరించుట శ్రేయస్కరము స్నేహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయమును చవి చూస్తారు.



సిద్ధాంతి: ములుగు రామలింగేశ్వరప్రసాద్

తుల: డాక్యుమెంట్స్, ముద్రణా పరమైన, రాని బాకీలు, భూమి స్థిరాస్తుల సంబంధితమైన రాబడి ఉద్యోగ పరముగా రావలసిన సౌకర్యములు, ధనప్రాప్తి ఇవి ఇబ్బందికి గురి చేయవచ్చును. అన్ని పనులూ పూర్తియై సాంకేతిక పరమైన ఇబ్బందులను అధిగమించి, మీరు ప్రయోజనములు పొందుతారు. అవధులను దాటిన ఆవేశము, సహించలేని దుర్మార్గములు, మానసికముగా కఠిన నిర్ణయములను తీసుకునే స్థితిని కల్పిస్తాయి. మౌనం వహించి ఉంటారు. . అష్టమూలికా గుగ్గిలంతో ధూపమ వేయండి. అనేక శుభములు మీ దరకి జేరగలవు.

వృశ్చికం: ప్రత్యర్థి వర్గము వారికి దెబ్బతీసే అవకాశములను మీరే కల్పిస్తారు. ఐతే ప్రత్యర్థి వర్గము మీ కంటే బలహీనముగా ఉండుట, ఆ వర్గములోని వారిలో కొంతమంది మీ సానుభూతి పరులగుట వలన ప్రత్యర్థి వర్గము మిమ్ములను ఏమీ చేయలేదు. మీరే కొద్దిగా ఆధిక్యములోన ఉంటారు. "విధాన పరమైన ముఖ్య విషయముల యందు మీ అభిప్రాయములలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. పట్టు విడుపు లౌక్యములు లేనిదే, కార్యసాధన కష్టమని" గ్రహిస్తారు. మీ మీద ఆధారపడిన వారి కొరకు మీ అభిప్రాయములను మార్చుకుంటారు. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట, నాగ సింధూర ధారణమును చేయుట వలన, దైవాను గ్రహము లభించును.

ధనుస్సు: నూతన వ్యాపార విషయములకు అనుకూల సమయము మనస్పర్థలు గల వ్యక్తులు దరికి చేరతారు. ఓర్పుతో, నేర్పుతో, అందరితో కలిసి పనిచేసే ధోరణిని అవలంబిస్తారు. మీ స్థాయి స్థానములను మరచిపోయి, అరమరికలు లేకుండా అందరినీ ఆదరిస్తారు. ఇవన్నీ తిరిగి చేదు అనుభవములకు దారి తీస్తాయని మీ సన్నిహిత వర్గముల వారు గగ్గోలు పెట్టినా మీరు న్యాయము అనుకున్నది చేస్తారు. సమాజములో జరిగే కొన్ని సంఘటనల ప్రభావము వలన మంచి వారు కూడ వారి వారి సిద్ధాంతములను మార్చుకో వలసిన పరిస్థితి వస్తుంది. రుద్రాభిషేకమును ప్రతి మాస శివరాత్రి రోజున చేయండి, తప్పక భగవంతుడు మేలు చేస్తాడు.

మకరం: అనుకున్న పనులు సవ్యముగా జరుగుటకై రాజకీయ నాయకుల చుట్టూ పదే పదే తిరగవలసి వస్తుంది. సంతానము మీరు చెప్పినట్లు వినకపోవుట వలన... అశాంతి కలుగుతుంది. నిత్యమూ లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయుట వలన ఎంతో శ్రేయస్కరమగును. మీకు రావలసిన అనుమతి పత్రములకు, సర్వ విషయ అనుకూలతలకు ఒక స్త్రీ అడ్డుపడవచ్చును. దైవభక్తితో పుణ్య కార్యముల మీద మీ దృష్టిని, సమయమును కేటాయిస్తారు.

కుంభం: మీ సిబ్బంది మీద, మీ కన్నా అధికారమును చెలాయించుటను అధికము చేసే వారు ఎక్కువవుతారు. "స్థాయికి తగని వ్యక్తులను నెత్తి కెక్కించుకున్నారన్న అపప్రద తప్పకపోవచ్చును. ఇంటా, బయటా ఇదే విమర్శ, మీకు సహాయ నిరాకరణకు కారణము అవుతుంది. స్థిరాస్తులు వ్యక్తిగత సామర్థ్యము ద్వారా సంపాదన సంతృప్తికరముగానే ఉంటుంది. "నష్టపోయామని" భావించిన ధనము కూడా చేతికి వస్తుంది.

మీనం: మితో సాన్నిహిత్యమును పెంచుకొని, మీకు అనుమానము రాకుండా రహస్యములను సేకరించే యత్నములు జరుగుతాయి. జాగ్రత్తలను వహించంది. అంతరంగిక చర్చలు జరిగే చోట క్రొత్త వారికి అవకాశమును ఇవ్వవద్దు. "మీతో లేని చనువును కల్పించుకొని, అలానే ప్రచారమును చేసికొని, లబ్ధిని పొందే వారు దేనికైనాతెగించిగలరని" గ్రహించండి. ప దుష్ప్రచారాలకు మీ అజాగ్రత్తే కారణం అవుతుంది. ఎవరైనా సరే మేలును ఊరకే చేయరని కాస్త ఆలస్యముగా సమాజము అర్థము చేసుకుంటుంది.